

శతకాలు

భక్తి,జ్ఞాన,నీతి

సుగుణ శతకం





సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020050015392

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్థం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

సుగుణశతకము

గ్రంథకర్త
ఆకెళ్ల వేంకటశాస్త్రి
దైవజ్ఞుడు
గోపాలపురము

1932

తరణోపాయము

ఇది భక్తిరసమగు గ్రంథము. ఉపనిషత్తులు, గీతా భాష్యము, జ్ఞానదీపిక మొదలగు పూర్వకాలపు వేదాంత గ్రంథములయొక్క సారమును గ్రహించి ముఖ్యమైన విషయములను వచనపూర్వకముగాను, అవసరమగు చోట్లయందు శ్లోకములను అర్థసహితముగాను వ్రాయుచు పిల్లలకు గూడ తెలియునటుల అనుభవముగల ఉదాహరణములు గనబఱచుచు, భక్తి, జ్ఞాన, వైరాగ్యములను సులభముగా తెలియజేయు ననేక విషయములను వ్రాసియున్నాను. సర్వజనులకు నిదియే తరుణోపాయమని నమ్మవలెను. ముముక్షువులందఱు దీనిని ముఖ్యముగా జదివి తీరవలెను. దీని ఖరీదు వి. పి. ఖర్చులు సహితముగా రు 1—0—0 యి మాత్రము అగును. కావలసినవారు యీా దిగువచిరునామాకు వ్రాయుడు.

గ్రంథకర్త
ఆకెళ్ల వేంకటశాస్త్రి
గోపాలపురం
కొత్తపేటపోష్టు, తూర్పుగోదావరిజిల్లా.

పీఠిక.

ఈశతకము 105 పద్యములను కలిగి, బాలురకును, బాలికలకును, తదితరులకును కూడ, మిక్కిలి యుపయోగముగ నుండునట్టుల వ్రాయబడినది. దీనియందు పెక్కునీతులు ఉపమానఉపమేయములతో చక్కగ సమకూర్చబడినవి.

దీనిని పరిశీలించిన నా స్నేహితులు కొందఱు, దీనిని పాఠశాలలయందు నెలకొలిపినయెడల, బాలురకును, బాలికలకును, మిక్కిలి సమంజసముగా నుండునని, ప్రోత్సాహపరచి నందున, దీనిని పాఠశాలలయం దుపయోగించుటకు ప్రయత్నించుచున్నాను.

ఆధునికగ్రంథములలో పాఠశాలలకు యితరగ్రంథములకంటె, నీతిని గఱపు నిట్టి గ్రంథముల నేర్పఱచుట, సర్వజనాదరణీయము గనుక, పాఠశాలాధికారులును, విద్యాశాఖాధికారులును, నీ శతకమునందు గల పద్యసారాంశములను గ్రహించి, దీనిని పాఠశాలలయందు నెలకొలుపుదురని కోరుచున్నాను.

ఇది 3, 4, 5, తరగతులలోని బాలురకు మిక్కిలి ఉపయోగకరముగా నుండునని నాయభిప్రాయము. గనుక నిది, ఆచంద్రస్థాయిగా నుండుటకు భగవంతుడు తగు సహాయము మొసగ్గాక.

ఇట్లు గ్రంథకర్త

ఆకెళ్ల వేంకటశాస్త్రి

దైవజ్ఞుడు

గోపాలపురం, కొత్తపేట పోష్టు తూర్పుగోదావరిజిల్లా

శ్రీరస్తు

సుగుణ శతకము.

కం. శ్రీరాముఁడె దైవం బని
శ్రీరాముని నమ్మియుండి చిత్తములోనన్
శ్రీరాముని స్మరియించిన
శ్రీరాముఁడె నిన్ను గాచు సిద్ధముసుగుణా. 1

కం. శ్రీరాముని దయచేతను
నాగాహారను సకలజనులు నోహో యనగా
హేరాళమైన నీతులు
ధీరుల్ మదిమెచ్చుగొనగ దెలిపెదసుగుణా. 2

కం. సర్వేంద్రియవర్జితుడును
సర్వవ్యాపకుడు నైన సర్వేశ్వరుఁడున్
సర్వావస్థలయందును
సర్వజ్ఞుం డొసగు మనకు సకలముసుగుణా. 3

కం. గణనాథుని పూజింతురు
గుణవంతులు ముందుగాను గోర్కెలు దీరన్
ప్రణవము మంత్రంబులలో
గణనకు మును వచ్చునట్టి కరణిని సుగుణా.

కం. జగతిని గల మనుజులలో
సుగుణంబులు గలుగువాడె సౌఖ్యము గాంచున్
సుగుణములకెల్ల మూలము
సుగుణాత్ములతోడ చెలిమి సుమ్మీ సుగుణా.

కం. పరులకు నపకృతి సేయుట
పరభామలతోటి పొందు పరదూషణమున్
గురువులతో వైరంబును
నిరయంబున కెన్నదైన నెలవులు సుగుణా.

కం. జననీజనకుల సేవయు
వినయోచితమైనయట్టి విద్యయు నెపుడున్
గనికరము గల్గు మనసును
మనుజులకివి యబ్బుటరుదు మహిలో సుగుణా.

కం. నెంయాలితోడ చెలిమియు
పలుబాములు పెట్టునట్టి ప్రభువుల కొలువున్
కులకాంతతోడ వైరము
కలకాలము నీకుదెచ్చు కష్టము సుగుణా.

కం. చిత్తము చంచలమైనను
చిత్తన మిసుమంతలేని పెనిమిటియున్నన్
మత్తెక్కు భార్యయున్నను
కర్తరి యింతింతగాదు గరరా సుగుణా. 9

కం. పెద్దలతో సహవాసము
అద్దమువలె సాయమగును నన్నిటియందున్
వద్దని వాదము సేయుచు
మొద్దులతో గూడిమనుట మోసమగును సుగుణా. 10

కం. పెరుగునుబో ఋణమెప్పుడును
తరుగునుబో నాయువెప్పుడు తప్పక రెంటిం
బరికించి జూడకుండిన
పరివేదన దెచ్చునీకు భద్రము సుగుణా. 11

కం. ఉత్తములగు సఖులున్నను
బిత్తరులగు కొడుకులున్న పెన్నిధియున్నన్
పొత్తుగల భార్యయున్నను
సత్తువగల దేహమున్న సౌఖ్యము సుగుణా. 12

కం. తనసతి గయ్యాళైనను
అనుమానము తట్టుచున్న నన్నిటియందున్
తనబాధ దైవమెరుగును
తనవారికి గూడ బాధ తప్పదు సుగుణా. 13

కం. కాన దులూకము పగటిని
కానదు కాకంబు రాత్రి కామాంధుండున్
గానడు రేయింబగలును
గానము మనమెల్ల భావికాలము సుగుణా. 14

కం. విడువవలె దుష్టసంగతి
విడువంగావలెను మిషను విశ్వములోనన్
విడువవలె పరులధనమును
విడువంగావలదు హితుని వినరా సుగుణా. 15

కం. హరిదాసుల దూషణమును
పరభామల భాషణంబు బాధగునీకున్
కరుణానిధి శరణంబును
శరణాగతరక్షణంబు సౌఖ్యము సుగుణా. 16

కం. కులటకు పతియే శత్రువు
కులమునకున్ శత్రువెపుడు కుజనసుతుండున్
నెలయే శత్రువు దొంగకు
ఖలునకు శత్రువు హితుండు గదరా సుగుణా. 17

కం. పతియే గతియని నమ్మిన
సతికెప్పుడు లోటురాదు చక్కగ వినుమా
సతియే పతికెదురాడిన
గతులన్నియు తప్పిపోవు గదరాసుగుణా. 18

కం. ఆలుసుమీ పతిప్రాణము
పాలుసుమీ ప్రాణమెల్ల పసిపిల్లలకున్
గాలిసుమీ మనప్రాణము
వ్రాలుసుమీ ప్రాణమెల్ల వ్రాతకు సుగుణా. 19

కం. రాదుసుమీ నరజన్మము
కాదుసుమీ యిహమునందు గల్గుసుఖంబున్
పోదుసుమీ యపవాదము
సోదెసుమీ నీతులెల్ల శుంఠకు సుగుణా. 20

కం. ఓడకుమీ సతికెవ్వాడు
వాడకుమీ పరధనంబు వాదులువచ్చున్
కూడకుమీ దుర్జనులను
చూడకుమీ పరులసతుల సొంపుగ సుగుణా. 21

కం. ఋతమున సంపద గలుగును
సతతాభ్యాసంబుచేత చదువునుగల్గున్
గతకృతకర్మను బుద్ధియు
వితరణమున కీర్తిగలుగు వినరా సుగుణా. 22

కం. తనకోపమె తనశత్రువు
తనశాంతమె తనహితుండు తథ్యముగాగన్
తనగుణమే తత్వసంపద
తనధర్మమె తనకుముక్తి తలపగ సుగుణా. 23

సుగుణ శతకము

కం. ఉపకారి మదెట్లున్నను
నపకారము జేయబోకు మన్యులకెపుడున్
అపకారము నొనరింపక
శ్లాఘ్యుండై మనుటమేలు సతతము సుగుణా. 24

కం. తనయులు లేనిగృహంబును
ధనమును ధాన్యంబులేని దాతలఁబ్రతుకున్
పెనిమిటి కొప్పనిసతియును
వినయంబును లేనిచదువు వృథరా సుగుణా. 25

కం. పెక్కురు కుమతులఁ గన్నను
నొక్కఁడె సూనుండుమేలు నుత్తముడైనన్
చుక్కలు పదివేలున్నను
చుక్కలరేడొప్పునట్లు సొగసుగ సుగుణా. 26

కం. నరజన్మ దొరకినందుకు
తరణోపాయంబు గనుట ధర్మముసుమ్మా
పరహింసాతత్పరులకు
పరమార్థ మదేల తెలియు పాపము సుగుణా. 27

కం. మన పెద్దలు గడియించిన
ధనమంతయు గడియలోనె తరుగగవచ్చున్
మనకది శక్యమె నిలుపగ
పనిపడి పదియేండ్లు కష్టపడినను సుగుణా. 28

కం. అర్థము వ్యర్థము జేయుచు
తీర్థము లాడంగనేల తిరిపముగొనుచున్
ప్రార్థించువారి కొసగిన
యర్థము సార్థంబుగాదె యనిశము సుగుణా. 29

కం. తెలియనివానికి తెలియదు
తెలిసినవాడెన్నడైన తెలివిగనుండున్
తెలిసియు తెలియనివాడే
తెలివిని గనిపెట్టి మనుట తెలివిర సుగుణా. 30

కం. మును జేసిన పుణ్యంబున
ధనమును ధర్మంబు దయయు దాక్షిణ్యంబున్
తనయులు సద్గుణసతియును
మనుజులకివి గలుగు నెప్పుడు మహిలో సుగుణా. 31

కం. తను సేవించెడు వారినె
ననిశము దేవుండుగాచు నదియెట్లన్నన్
జననియు తనదనయులలో
వినయాత్మజు నెచ్చు జూచు ప్రేమను సుగుణా. 32

కం. అతిలోభంబున కౌరవు
లతియాపిని బలియు మున్ను హతులైరిగదే
ప్రతికార్యమందు తప్పక
అతి వదలుట మేలు నీకు ననిశము సుగుణా. 33

కం. దుర్మతివై కడునీచపు
కర్మములను చేయకుండ కష్టముతోడన్
నిర్మలబుద్ధి నొనర్చెడు
ధర్మమె నిన్నెపుడుగాచు దథ్యము సుగుణా. 34

కం. యెప్పటికైనను మృత్యువు
తప్పదుమనకంచు నెఱిగి ధర్మముతోనే
యెప్పటికప్పుడె మెలగెడు
నప్పురుషుడె ధన్యుడగును నవనిని సుగుణా. 35

కం. ఎందరు రాజులు మడిసిరి
యెందరు మరిజోగులైరి యిన్నియుగనుచున్
గుందడు కొంచెంబైనను
ముందరగతి యేమియనుచు మూర్ఖుడు సుగుణా. 36

కం. దేహముకల్లని దెలిసియు
మోహంబున మునుగనేల మూర్ఖుడవగుచున్
ఆహాయిక యేదో యమునికి
నూహాను తెలియంగవలయు నొప్పుగ సుగుణా. 37

కం. మానసమే సుఖమిచ్చును
మానసమే దుఃఖమిచ్చు మరినూహింపన్
మానసమే స్థిరమైనను
మానసమే ముక్తినొసగు మహిలో సుగుణా. 38

కం. మనసారగ తనుజేసిన
వనులెన్నడు తప్పిపోవుపరిశీలింపన్
కనులారను గనుచున్నది
మనసానకగానబడదు మనకది సుగుణా. 39

కం. మనసానరించెడు పాపము
తనువెన్నడు చేయదటుల తద్విధమరయన్
వనితా లింగిత దేహము
తనయాలింగితము గాదె తలపగ సుగుణా. 40

కం. మృత్యువు చేరువ నుండగ
నిత్యము మనకేది యనుచు నిఖిమంబైనన్
సత్యము దలపని మనుజుని
గత్యంతరమేమి యగునో గానవె సుగుణా. 41

కం. జననము మరణముకొరకే
వనజాక్షుల తోటిపొందు వాదులకొరకే
అనయము నిరయము కొరకే
వినయము తనమేలుకొరకె వినరా సుగుణా. 42

కం. అన్నము పెట్టుటకన్నను
మిన్నగు ధర్మంబులేదు మేదినిలోనన్
మిన్నక జీవులజంపుట
కన్నను పాపంబులేదు గదరా సుగుణా. 43

కం. మనసున వాక్కున కర్మను
ననయంబును దేనినైన నపకారంబున్
పనివడి చేయకయుండెడు
మనుజుండే ముక్తిగాంచు మహిలో సుగుణా. 44

కం. పతికిద్దరు సతులున్నను
పతివర్జితయైన యట్టి భగినియునున్నన్
ప్రతికూలుడు సుతుడున్నను
సతతంబును గలుగునయ్య జగడము సుగుణా. 45

కం. త్యాగముకన్నను సుగుణము
భాగోద్వేమికన్న మిగుల పాడుగుణంబున్
త్రాగుడుకన్నను వ్యసనము
యోగతిసిం గానమయ్య నెందును సుగుణా. 46

కం. వెలయుగ సుకృత మొనర్చియు
కలుషంబున కెడముగలుగ కడకది తరుగున్
జలపూరిత ఘటమందలి
బిలమునసే పోవు నీటివిధమున సుగుణా. 47

కం. పరువు ప్రతిష్ఠయు లేకయె
చిరకాలము బ్రతుకునట్టి జీవితమేలా
ఉరకయె బ్రతికెడు కాకము
చిరజీవిగ నున్న నేమి చేకురు సుగుణా. 48

కం. ఘనసుగుణుకు విద్యయబ్బిన
ఘనసౌఖ్యమె గాక మరియు గాంచును యశమున్
కనకము తావిని జెందగ
ఘనముగ శోభిల్లునట్లు గదరా సుగుణా. 49

కం. పూర్వపుయత్నము దేవుని
కారుణ్యము లేక కడకు కానేరదు మీా
పైరులు పండునె యెన్నడు
సారంబగు వృష్టిలేక చేకుఱగ సుగుణా. 50

కం. మునుజేసిన కర్మమునం
దనఫలమే తనకుగాక తాకునె యొరులన్
తనతల్లి మంద నుండగ
చేనుగుడువగ క్రేపు జేరు చేంతను సుగుణా. 51

కం. పసగాను కవితారసమది
రసికునికే పొసగుగాని రాదన్యులకున్
ప్రసవావేదన దెలియునె
ప్రసవించెడు స్త్రీకిగాక వంధ్యకు సుగుణా. 52

కం. మనగడన మంచిదైనను
ననిశము దేవుండు దాని కనుకూలుడగున్
అనలం బించుక యున్నను
అనిలునిచే ప్రజ్వరిల్లు నట్లుగ సుగుణా. 53

కం. ఏరీతినైన నొరులకు
నోరంతయు నుపకరించు గుణియగు నతఁడున్
నోరెఱుఁగని పశువులు మన
కేరీతిగ పాలొసంగు నెఱుఁగవె సుగుణా. 54

కం. తొలిజేసిన ప్రారబ్ధం
బిలలో తాననుభవించు నెవ్వండైనన్
తలక్రిందుపక్షి యట్టుల
తలక్రిందుగ నుండ నేమి తలఁపవె సుగుణా. 55

కం. ఇతరుల జెరుప దలంచిన
నతఁడే చెడిపోవు పిదప నదియెట్లన్నన్
సతియగు సీతను రావణు
డతివలపున దెచ్చి నాశ మందఁడె సుగుణా. 56

కం. ఎన్నికగను పండితుఁడై
యున్నను శీలంబులేక యొప్పునె యతఁడున్
కన్నులు గానని వానికి
నున్నని యద్దంబదేల నుడువవె సుగుణా. 57

కం. చేరువ నున్నను కుజనుం
డారయలే డొరులగుణము నజ్ఞానమునన్
చేరువ నున్నను కప్పలు
సారసరస మానలేని చందము సుగుణా. 58

కం. తనకుగల దానితోడనె
తనివిగ జీవించువాడె ధన్యుడు సుమ్మీ
వననిధి దిరిగెడు మీనము
వనమునునే బ్రతుకునట్టి వదుషున సుగుణా. 59

కం. తనబుద్ధియె సుఖమిచ్చును
యినుమడిగా గురునిబుద్ధి యిచ్చుసుఖంబున్
తనకంతము పరబుద్ధియె
వనజాక్షులబుద్ధి యెప్పుడు ప్రళయము సుగుణా. 60

కం. పరిశీలించిన కొలదిని
పరమాత్మను తెలిసికొనగ వశమగుకడకున్
తరచినకొలదిని పెరుగును
సరసంబగు వెన్నదొరకు చందము సుగుణా. 61

కం. ఒరులకు నపకృతి లేకయె
సరసంబుగ ధనముగూర్చు సజ్జనుడెపుడున్
విరులకు నష్టములేకయె
సరఘులు సమకూర్చు తేనె చందము సుగుణా. 62

కం. ఎఱుగక చేసియు పురుషుడు
దురితఫలంబనుభవించు తోడనె యతడున్
ఎఱుగక ననలము ముట్టిన
చిఱుతను నది కాల్పకున్న చిత్రము సుగుణా. 63

కం. అలసుమ ఘనునిం జేరిన
చెలువున తా ఘనత జెందు చిత్రముగాగన్
అలరుల జేరుచు దారము
వెలదుల కంఠంబునందు వెలయదె సుగుణా. 64

కం. ఘనుడే యల్పుని జేరిన
తనఘనతకు లోటురాక తప్పదుసుమ్మా
వనమున తెప్పను తేలదె
ఘనముగ నున్నట్టురాతి కంబము సుగుణా. 65

కం. ఖలుడే ఖలులను జేరును
కల్లైనను సాధు చెలిమి గానడుసుమ్మా
మలమును దరియెడు పురుగులు
మలయజమున కెట్లుజేరు మహిలో సుగుణా. 66

కం. బలముగలవాడు శాంతము
గలవాడై యున్న యెడల గణ్యత జెందున్
పలుశాఖలోనగు తనయుల
పలువిధముల సైచు తల్లి వడువున సుగుణా. 67

కం. మితిమీరి యానగొనియెడు
ప్రతిమనుజుడు తప్పకుండ భంగముజెందున్
అతియాన నెఱకు బోయెడు
ప్రతిమీనము మృతిని జెందు వడువున సుగుణా. 68

కం. చెనటులు సంపాదించిన
ధనమంతయు నొక్కసారె తఱుగును సుమ్మీ
ఘనముగ బెరిగెడు వృక్షము
పెనుగాలిని గూలునట్టి విధమున సుగుణా. 69

కం. పొలుపగు సతి తనకున్నను
కలుషాత్ముడై గోరు నితర కాంతల నెప్పుడున్
పలుదెఱగుల నీరుండియు
బలిపుష్టము కడవజేరు చందము సుగుణా. 70

కం. కవిలేని సభలవెల్లను
రవిలేని నభంబు మాడ్కి రాజిల్లవుసుమీ
చెవిలేని కూరలెల్లను
భువిలో నవి యెట్లు పొసగు భుక్తికి సుగుణా. 71

కం. అరయు మహాత్ముల యశమది
దురితాత్ముల చెలిమివలన దొలగదు సుమ్మీ
ఉరగావృతమగు చందన
తరువునకుం బరిమళంబు తలగునె సుగుణా. 72

కం. కవనము సంగీతంబును
భువిలో నివి లభ్యమగుట పుణ్యముగాదే
చవిగొని బ్రహ్మానందము
చెవిగొనలేనట్టివాడు జడుడగు సుగుణా. 73

కం. నిరుపేదయు మూర్ఖుండును
పరవాసియు నిత్యరోగి పరసేవకుడున్
నిరతము బ్రతుకుట కన్నను
మరణంబే శ్రేయమండ్రు మాన్యులు సుగుణా. 74

కం. దినములు వ్యర్థము సేయక
దినమునకొక నిమిషమైన దేవుని మదిలో
పనివడి గొలువని మనుజుడు
మనుజుండే పశువుగాని మహిలో సుగుణా. 75

కం. దేహాభిమాన ముండగ
మోహంబును విడువగలడె మూర్ఖుండెప్పుడున్
సాహసమున నదివిడిచిన
బాహాటముగాను జెందు పరమును సుగుణా. 76

కం. ధనమును మనసును రెండును
చేనువుగ నున్నంతవరకు సౌఖ్యము లేదే
యనుచిత ముచితము నెఱుగని
మనుజునకవి యేలవిడును మహిలో సుగుణా. 77

కం. ప్రథమమున తత్వచింతయు
ప్రథితంబగు శాస్త్రచింత పదపడి వెలయున్
అధమమగు దానచింతయు
నధమాధమమగును తీర్థయాత్రలు సుగుణా. 78

కం. పరహితుడే యుత్తముడగు
యిరుదెసలను మధ్యముండు హితుడై యొప్పన్
పరవైరియె యధముండగు
నిరుదెసలకు వైరి యెట్టి హీనుడో సుగుణా. 79

కం. కుజనుడు చెప్పియు చేయడు
సుజనుం డటుచెప్పకుండ సొంపుగ జేయున్
ప్రజలకు నుండెడు గుణముల
నిజమును గనుగొనుటకిదియె నీతిర సుగుణా. 80

కం. తనకుపకార మొనర్చెడు
జనునకె కడుకీడు జేయ జేసబోయెడు న
చ్చనటికి ఘనమై యొప్పెచు
శునకము పదిరెట్లు మేలు జూపును సుగుణా. 81

కం. దయలేని యాగ మేలను
దయలేకను దానమేల ధర్మంబేలా
దయలేని రాజ్య మేలను
దయమాలినబ్రతుక దేల తలపగ సుగుణా. 82

కం. ఎయ్యది ముక్తికి తెరువగు
నెయ్యది సుగుణంబులందు హెచ్చును ఘనమై
ఎయ్యది భక్తికి మొదలగు
నయ్యదియే నీతియంద్రు నవనిని సుగుణా. 83

కం. పొడచిన తిట్టిన కొట్టిన
పడి యూరకయుండుగాని ప్రాజ్ఞుడు మఱితా
నొడబడడు మారుసేయఁగ
విడువడు ధర్మంబునెప్పుడు వినరా సుగుణా. 84

కం. చంచలమగు సంసారము
చంచలములు జీవనంబు జవరాండ్రు సుతుల్
చంచలమగు సిరియు ప్రాణము
చంచలనము లేని దొక్క సత్యమె సుగుణా. 85

కం. వేడుచు నెంతగ జెప్పిన
వీడడు తనపాడుగుణము వెంగలియెప్పుడున్
గాడిదకు గంధమలదిన
బూడిదలో పొరలునట్టి పోలిక సుగుణా. 86

కం. బాలిశుని జేరనిచ్చిన
పాలకునే జెరుపజూచు పాపపుబుద్ధిన్
పాలొసగి యెంతబెంచిన
వ్యాళము తనుగఱవజూచు భంగిని సుగుణా. 87

కం. తెఱవలు జాణతనంబున
నెఱుకను గలవారినైన నెరగొందురుమీ
తెరవాటుకాడు తెరువున
తెరువరులను గొట్టునట్టి తెఱగున సుగుణా. 88

కం. నీతిగ శ్రమపడి చేసెడు
చేతకు తగునట్టిఫలము చేకురు సుమ్మీ
నూతని లోతుగ త్రవ్విన
పాతాళపుగంగ దొరకు భంగిని సుగుణా. 89

కం. కల్లకు కల్లయె బలమగు
పిల్లలకుం దల్లియొప్పు పెద్ద బలంబౌ
నల్లికి స్నేహము బలమగు
నెల్లరకును నీతి బలము యెఱుగగ సుగుణా. 90

కం. జూదము నాడిన యెడలను
ఖేదంబును జెందెదీవు కీనాశుడవై
మేదినికెల్లను ప్రభువయి
జూదంబున నలుడు చెడడె చొరబడి సుగుణా. 91

కం. సత్యము తప్పకయుండిన
నిత్యము కడుమేలుగలుగు నిజముగ నీకున్
సత్యము విడువని కతమున
సత్యహరిశ్చంద్రుడయ్యె జగతిని సుగుణా. 92

కం. మ్రాకున ననలముభంగిని
నాకసమున గాలిభంగి నందఱిలోనన్
డీకొని దేవుండుండగ
చేకొనలేకుంకి జూడ జిత్రము సుగుణా. 93

కం. హరికథలు వినెడువారికి
హరిపూజలు చేయువారి కనవరతంబున్
హరినే నమ్మినవారికి
హరియే సమకూర్చునెపుడు నఖిలము సుగుణా. 94

కం. కనుమూసి యరసి జూచిన
గనవచ్చును జగతిలోని కల్ల నిజంబుల్
కనుదెరచి దీసి నిజేమును
ఘనుడైనను గానలేడు గదరా సుగుణా. 95

కం. భక్తిని సేవించినయెడ
ముక్తిని దా జెందగలడు మూర్ఖుండైనన్
శక్తికి జాలని వుడుతయె
భక్తిని సేవించి బొందె పరమది సుగుణా. 96

కం. వెలయును జంద్రుడు రాత్రిని
వెలయును సూర్యుండు పగలు విశ్వములోనన్
వెలయు సుపుత్రుడు కులమున
వెలయును ధర్మంబు నెల్లవేళల సుగుణా. 97

కం. అరయగ లుబ్ధుం డెపుడును
సిరి యుండియు సుఖము తాను జెందడు సుమీ్మ
తఱచుగ చేనికె గట్టెడు
వెఱబొమ్మను బోలునట్టి విధమున సుగుణా. 98

కం. ఎనుబదినాలుగులక్షల
జననంబులు దాటియుండి చయ్యన నిపుడీ
మనుజుండై జన్మించియు
వినియోగము లేనివాడు వృథరా సుగుణా. 99

కం. బుద్ధికి మనసే విషము
బద్ధకునకు భోజనంబు బహు విషమంబౌ
వృద్ధునకు తరుణి విషము
నిద్ధరనందఱికి విషము ఋణము సుగుణా. 100

కం. పొరపాటునునది నిజేముగ
పొరపాటున వచ్చుచుండు బుధునకు నైనన్
పొరపాటెన్నుట కన్నను
పొరపాటికలేదు మనకు పుడమిని సుగుణా. 101

కం. తప్పులు గనబడుచున్నను
యొప్పులనే సంగ్రహించు నొప్పుగ బుధుడున్
నెప్పున నీరును విడుచుచు
తెప్పున పాల్గ్రోగుహంస తెఱగున సుగుణా. 102

కం. ఆకెళ్ల వంశమందున
ప్రాకటముగ జననమంది పద్యశతంబున్
జేకొని వేంకటశాస్త్రియె
శ్రీకాంతుని కరుణవలన జేసెను సుగుణా. 103

కం. ఏపైన సుగుణశతకము
నే పామరుడైన విన్న నేర్పడి చదువన్
గోపాలపురాధీశుడు
గోపాలకృష్ణు డిచ్చు కోర్కెలు సుగుణా. 104

కం. మంగళమగు భూపతులకు
మంగళమగు సతులకెపుడు మాన్యులకెల్లన్
మంగళమగు గోసమితికి
మంగళమగు రామచంద్ర మహిమకు సుగుణా. 105

—సంపూర్ణము—